# నిర్ణయం



**-మహమ్మద్ తహసీన్ అలి**

ఆరోజు ఆదివారం కావడం వల్ల రవి బారెడు పొద్దెక్కిన తరువాత గాని లేవలేదు. లేవగానే చకచకా కాలకృత్యాలు తీర్చుకొని డైనింగ్ టేబుల్ దగ్గరికి వచ్చాడు. టిఫిన్ డిష్లో రెడీగా వుంది. డిష్ మూత తీసాడు. ఉప్మా టిఫిన్ చేసి ప్రక్కనే వున్న ఫ్లాస్క్‌లోని టీ కప్పులోకి వంచి త్రాగుతూ హాల్లోకి వచ్చాడు రవి.

టైం తొమ్మిదింబావు అయింది. టీవీ ఆన్‌లో వుంది. డిడి-1లో శ్రీకృష్ణ సీరియల్ వస్తోంది. అది శ్రీకృష్ణుడు-సుదాముని మైత్రి ఘట్టం. సోఫాలో చతికిలబడ్డాడు రవి. సుదాముని ఇంట్లో పిల్లలు పస్తులుండడం, తమ పేదరికం- ఆత్మాభిమానం వల్ల సుదాముడు తన బాల్య మిత్రుడు శ్రీకృష్ణుని వద్దకు వెళ్ళలేని అసమర్థత... భార్య శ్రీకృష్ణుని వద్దకు సహాయార్థం వెళ్ళమని కోరడం- ఈ విషయమై భార్యాభర్తల మధ్య తర్జనభర్జన... సీరియల్ చాలా రసవత్తరంగా సాగుతోంది. రవి సీరియల్‌లో లీనమైపోయాడు.

"మీరు ఏ నిర్ణయం తీసుకున్నారు?"...

★★★

"మిమ్మల్నే!" భర్త నుండి ఎలాంటి బదులు రాకపోయేసరికి శృతి మళ్ళీ అడిగింది.

టీవీ శబ్దాన్ని మించిన శృతి కంఠానికి అదిరిపడ్డాడు రవి.

ప్రక్కనే నిలబడి వుంది భార్యామణి. రవి తేరుకొని శృతి వైపు చూసాడు. ఆ చూపులో అతని అసహాయత, అసమర్థత వ్యక్తమౌతోంది.

"నేనేం నిర్ణయించుకోలేక పోతున్నాను." రవి స్వరం బలహీనమైంది. చాలా నెమ్మదిగా బదులిచ్చాడు.

"ఓ పని చేయకూడదూ" అంతలోనే ఒక ఉపాయం తట్టిన వాడిలా ఉత్సుకతతో తనే మళ్ళీ చెప్పాడు.

శృతి రవి వైపు చూసింది. ఆ చూపులో ఏమిటి అన్న ప్రశ్న వుంది.

"నువ్వే ఏదో ఒక నిర్ణయం తీసుకోకూడదూ. నీ నిర్ణయానికి నేను కట్టుబడి వుంటాను" తన మనస్సులో ఉన్నది చెప్పి బరువు దిగిపోయినట్లు తేలికపడ్డాడు రవి.

"ఈ సమస్య నాది కాదు, మీది. సమస్యకు పరిష్కారం చూడవలసిన బాధ్యత, అవసరం కూడా మీదే. నాకా అవసరం లేదు" శృతి కంఠం ఖంగుమంది.

రవికి చెంప వాయించినట్లయింది. దిగిపోయిందనుకున్న బరువు రెండింతలైంది.

"ఓ వారం తరువాత మీ నిర్ణయం చెప్తానన్నారు కనుక అడిగాను. ఇప్పటికీ మీరో నిర్ణయానికి రాలేకపోతే ఇంకో రెండు మూడు రోజులు తీసుకోండి. నిదానంగా ఆలోచించండి. మీ నిర్ణయమేదైనా నేను కాదనను" నిక్కచ్చిగా చెప్పి శృతి అక్కడి నుండి రివ్వున వెళ్ళిపోయింది.

రవి అయోమయంగా శృతి వెళ్ళిన వైపే చూస్తుండిపోయాడు. సోఫాలో మెల్లగా ఒరిగిపోయాడు. టీవీ ఎదురుగా కనిపిస్తోంది. శ్రీకృష్ణ సీరియల్ నడుస్తోంది. బొమ్మలు కనిపిస్తున్నాయి. కాని మాటలే వినిపించడం లేదు. మనసంతా అల్లకల్లోలమై పోయింది. శృతి మాటలే ఆవృత్తమౌతున్నాయి.

రవి కళ్ళు మూసుకున్నాడు. మనసు గతంలోకెళ్ళింది.

★★★

పెళ్ళైన కొత్తలో ఓరోజు రాత్రి ప్రక్కలో చేరాక అల్లారు

## అభద్రత

**జీ**వన ప్రవాహం
ఎప్పుడు, ఎక్కడ, ఎలా
మలుపు తిరుగుమందో తెలీదు
లోయల్ని తాకుతూ,
కొండల్ని చీల్చుకొంటూ,
అడవుల్ని జయించుకొంటూ,
వాగుల్ని కలుపుకొంటూ,
గోదావరిలా...
గుండెలో తడి పుట్టినప్పుడు
ఊరి, ఉబికి కళ్ళు చెరువులవుతాయి
సుఖాల్ని అనుభవించినప్పటి ఆనందాన్ని
ఏ కళ్ళయితే ప్రకటించగలవో
కష్టాల్ని అనుభవించినప్పుడూ
ఆ కళ్ళే ప్రతినిధులవుతాయి
జీవితంలో ఒడిదుడుకులు
ఒయాసిస్సుల్లాంటివి
రాజకీయం ముసుగేసుకున్న వాడు
కక్ష సాధించటం కోసం
విషం చుక్కల్ని ఎంచుకొంటే-
గుప్పిట బిగిసిన అధికారం
రావణబ్రహ్మ నోటి వాక్కవుతుంది
పథకాల రచనలో
నిజాయితీ కలాన్ని వదిలేసి
చురకత్తులతో గీతల్ని గీస్తే,
తెగేది అమాయక జీవుల బతుకు రాతలే.
కర్తవ్యంలో స్వార్థాన్ని
కొత్త రాగంలా పలికిస్తే
శ్రమ కరిగి నీరవుతాది
జీవితమంతా లవణాలమయం
ఏ క్షణం, ఎలా ముగుస్తుందో
తెలియని అయోమయం రాజ్యమేలితే
కుళ్ళిన రాజకీయంలో పుట్టిన
విషక్రిముల్లాంటి నాయకులు
అభద్రత కళ్ళకి కాటుక అవుతారు
వాళ్ళ చూపుల్లోని కొరివి మంటలకి
భవితవ్యం బూది అవుతుంది
భద్రతకి భయం పుట్టించే వాళ్ళని
లోకం గొడుగు నుండి గెంటేయాల్సిందే.

**-యస్. ఆర్. పృథ్వి**

ముద్దుగా తన కోరికను భర్త చెవిలో వేసింది శృతి.

"నేను చదువుకుంటే ఎలా ఉంటుంది."

"నీకు చదువెందుకురా ఇప్పుడు", తనూ అంతే గారాబంగా బదులిచ్చాడు రవి.

"మీరు ఆఫీసుకు వెళ్ళాక ఇంట్లో నాకేం పాలుపోవడం లేదు. చదువు సాకుతోనైనా నేను పొద్దంతా బిజీగా ఉండగలను. అందుకని", అంది శృతి అనునయంగా.

"చదువు ఎప్పుడూ ఎవరినీ చెడగొట్టదు. శ్రద్ధ వుండాలే గాని ఎంతవరకైనా చదువుకోవచ్చు. నిజమే. చదువు వల్ల ఇంత జ్ఞానమూ అబ్బుతుంది. నువ్వన్నట్లు నీకు పొద్దంతా బోర్ కూడా వుండదు", అన్నాడు రవి.

భర్త మాటలకు శృతి ఎంతో సంబరపడిపోయింది. ఎస్.ఎస్.సి. చదివిన శృతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ నుండి బి.ఏ. కొరకు యోగ్యతా పరీక్ష వ్రాయడం, ఎలిజిబిలిటీ సంపాదించడం, బి.ఎ.లో ప్రవేశం పొందడం వెంటవెంటనే వరుసగా జరిగి పోయాయి.

చూస్తుండగానే మూడు సంవత్సరాలు గడిచి పోయాయి. శృతికి చదువు పట్ల ఉన్న శ్రద్ధ వల్ల బి.ఏ. సునాయాసంగా ఉత్తీర్ణురాలైంది. మలి కార్యక్రమంగా శృతి బి.ఇడి.లో చేరడానికి భర్తను ఒప్పించగలిగింది. బి.ఇడి. పూర్తి చేసి గాని శృతి ఊపిరి పీల్చుకోలేదు.

వంట గది వరకే పరిమితమైన శృతి గడప దాటి నాలుగు సంవత్సరాలలో జ్ఞానం-విజ్ఞానంతో పాటు లౌకికం, తర్కం నేర్చుకొని ఎన్నో-ఎన్నెన్నో-మరెన్నో పరిస్థితులలో తన అవసరాలను పూర్తి చేసుకొనే దశలో కలిసిన ఎందరినో పరిచయం చేసుకుంటూ, సమాజంలో స్త్రీ యొక్క స్థానాన్ని, స్వాతంత్ర్యాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకుని నిండు వ్యక్తిత్వం, ఆత్మ విశ్వాసంతో ఓ వెలుగు-వెలుగుతూ జీవితంలో చాలా ముందుకు వెళ్ళిపోయింది. ఆమె రవి కంటె ఎంతో ఎత్తుకు ఎదిగిపోయింది.

ఓరోజు భర్త మంచి మూడ్‌లో వుండడం చూసి, "నిన్నటి పేపర్లో టీచర్ ఉద్యోగాలకు ప్రకటన పడింది. నేను ప్రయత్నం చేద్దామనుకుంటున్నాను, మీరేమంటారు", జంకుతూ తన ఉద్దేశాన్ని వెలిబుచ్చింది శృతి.

"నువ్వు ఉద్యోగం చేసి సంపాదించవలసినంత అవసరం ఏముందని?" తన అయిష్టతను వ్యక్తపరిచాడు రవి.

"ఇంత డబ్బు పెట్టి చదివిన చదువు వ్యర్థం కావలసిందేనా? అర్హత వుంది కనుక ఉద్యోగం చేయడంలో తప్పేముంది. మీకూ చేదోడు-వాదోడుగా ఉంటుంది. నా యోగ్యతకూ ఒక సార్థకత లభిస్తుంది. ఈరోజుల్లో పిల్లల చదువులకు ఎన్ని లక్షలౌతున్నాయో మీకు తెలియంది కాదు. ఎంత పోటీతత్వం పెరిగిపోయింది. మనకున్న ఇద్దరు పిల్లల్ని బాగా చదివించి డబ్బుకు ఎలాంటి అవస్థ పడకుండా చూసుకోవచ్చు గదా. మీరొక్కరు మాత్రం ఎంతని కష్టపడతారు. సమాజంలో ఈరోజు డబ్బున్న వాడికే గౌరవం-మర్యాదానూ. డబ్బుకే దాసోహమంటుందీ లోకం. ఈనాడు సర్వస్వం డబ్బేనూ. డబ్బు లేకపోతే మన మొహమైనా చూడరు ఎవరు", శృతి తన జ్ఞానం ఒలకబోసింది.

శృతిలోని ఆత్మస్థయిర్యాన్ని, పట్టుదలను, తర్క వితర్కాన్ని చూసి తను వద్దన్నా వినలేని పరిస్థితిని గ్రహించి, "సరే! నీ ఇష్టం" అన్నాడు రవి పేలవంగా.

శృతి డి.ఎస్.సి. కొరకు ఎంతో శ్రమించి రేయింబవళ్ళు ఒకటి చేసింది. చివరికి తను అనుకున్నది సాధించగలిగింది. సెకండరీ గ్రేడు టీచర్ ఉద్యోగం సంపాదించింది. పోస్టింగ్ మహబూబాబాద్‌కిచ్చారు.

రవి ఆంధ్రా బ్యాంక్‌లో క్యాషియర్. గత ఏడు సంవత్సరాలుగా వరంగల్‌లో ఉంటున్నారు. అబ్బాయి రెండవ తరగతిలోనూ, అమ్మాయి సీనియర్ కె.జి.లోనూ కాన్వెంట్ స్కూల్లో చదువుకుంటున్నారు. అనుకూలమైన ఇల్లు. కలివిడి గల ఇరుగు-పొరుగు. వీటన్నిటినీ చూసి శృతి తనే రోజూ రైలుకి మహబూబాబాద్ వెళ్ళి వస్తోంది. రైలుకు సీజన్ టిక్కెట్టు తీసింది. స్కూలు టైముకి రైలు బండి అనుకూలంగా ఉండడం మూలాన ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంది. కాలం గడిచిపోతోంది. సంసారం సాఫీగా సాగిపోతోంది.

ఇంతకాలంగా ఒక్క సంపాదనపై పొందలేని సుఖసౌఖ్యాలు ఇప్పుడు ఇంట్లో ఒక్కొక్కటిగా సౌకర్యాల సామగ్రి పేరుకుంటూ పోతోంది. విలువైన క్రొత్త ఫర్నీచర్‌తో ఇల్లు కళకళలాడుతోంది. కొన్ని పాత వస్తువుల స్థానాన్ని క్రొత్తవి ఆక్రమించుకుంటున్నాయి. ఒక ఆధునిక గృహంలో ఉండవలసిన హంగులన్నీ సమకూరినాయి. పెద్ద కలర్ టీవీ, వాషింగ్ మెషీన్, ఎయిర్ కూలర్, రెఫ్రిజిరేటర్, విసిఆర్- ఒక్కటేమిటి అన్నీ ఇంట్లో తమ స్థానాలను పదిలపరచుకున్నాయి.

శృతి తన ప్రస్తుత స్థితిలో ఎంతో ఆనందంగా ఉంది. తన జీవిత పుస్తకంలో అనుభవాల పుటల సంఖ్యలు పెరిగిపోతుండగా శృతి మాటల్లో, మాట తీరులో, హావభావాల్లో, ప్రవర్తనలో క్రమక్రమంగా మార్పు వస్తోంది.

ఈనాడు ఎక్కడ, ఏ రంగం చూసినా పోటీ ప్రపంచమే. అంతటా పోటీతత్వమే. శృతి పనిచేస్తున్న పాఠశాలలో కూడా పోటీ ఏర్పడింది. ఉపాధ్యాయులలో ఉన్నత చదువులు సాధించాలన్న తపన మొదలైంది. ఇంతకాలంగా టీచర్లకు పదోన్నతి అవకాశాలు నగణ్యంగా ఉండేవి. ఎస్.జి.టి.గా నియామకమైన ఉద్యోగి ఎస్.జి.టి.గానే పదవీ విరమణ చేసేవాడు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఉన్నత విద్యార్హతలున్న వారికి అంచెలంచెలుగా పదోన్నతి అవకాశాలు కల్పించబడ్డాయి. అందుకే శ్రద్ధ వున్న వారు చదువుపట్ల మొగ్గు చూపుతున్నారు. శృతి ఆ మార్గంలోనే పయనించింది. ఎస్.డి.ఎస్.సి.ఇ. ద్వారా ఎం.ఏ. (ఇంగ్లీషు)లో చేరింది. శృతి సహచరుల్లో ఒకరు శృతితో పాటే కోర్సు చేస్తోంటే మరొకరు ఎం.ఇడి. చేస్తున్నారు. శృతి ఆవిధంగా ఇటు ఇంట్లో అటు స్కూల్లో పూర్తిగా బిజీ అయిపోయింది.

స్కూళ్ళకు దసరా సెలవులిచ్చారు. ఈ సెలవులను శృతి సద్వినియోగపరచు కుంటోంది. ఆమె పూర్తిగా తన చదువులో నిమగ్నమైపోయింది.

ఓరోజు బ్యాంకు కెళ్ళిన రవి శరీరం నలతగా వుందని మధ్యాహ్నం సెలవుపెట్టి విశ్రాంతి తీసుకుందామని ఇంటికి వచ్చాడు. హాల్లో శృతి, ఆమెకెదురుగా అపరిచిత వ్యక్తి ఎవరో కూర్చొని వున్నారు. ఏదో విషయంపై సీరియస్‌గా చర్చ జరుగుతోంది. వీరిద్దరి మధ్య వున్న టీ పాయ్‌పై పుస్తకాలు పడివున్నాయి. ప్రక్కనే రెండు ఖాళీ టీ కప్పులున్నాయి. కొద్దిసేపు క్రితమే వారు టీ త్రాగినట్లున్నారు. అతని చేతిలో సిగరెట్టు వెలుగుతోంది.

మధ్యాహ్న సమయంలో ఎప్పుడూ ఇంటికి రాని రవి ఈరోజు రావడాన్ని చూసి శృతి నివ్వెరపోయి నిలబడింది. "రండి! వీరిని మీకు పరిచయం చేస్తాను. వీరు... మాధవరెడ్డి గారు, స్కూల్ అసిస్టెంట్. మా స్కూల్లోనే పని చేస్తున్నారు. నాతో పాటే ఇంగ్లీషులో ఎం.ఏ. చేస్తున్నారు" అంటూ తన సహచరుని వైపు తిరిగి, "వీరు నా భర్త. పేరు రవి", ఇద్దరినీ శృతి పరిచయం చేసింది.

"గ్లాడ్ టు మీట్ యూ", రవి మాధవరెడ్డితో కరచాలనం చేసాడు.

"ఐ టూ గ్లాడ్ టూ మీట్ యూ", అన్నాడు మాధవరెడ్డి.

"మీరు మీ పని కానివ్వండి. నాకు తలనొప్పిగా వుంది, విశ్రాంతి తీసుకుందామని వచ్చాను" అంటూ రవి నేరుగా తన బెడ్ రూంలోకి చొరబడ్డాడు.

ఓ పావుగంట తరువాత మాధవరెడ్డి వెళ్ళిపోయాడు. శృతి భర్త దగ్గరికి చేరింది, కుశలమడిగి సపర్యలు చేయడానికి.

మాధవరెడ్డి తన ఇంటికి ఎన్నాళ్ళ నుండి వస్తున్నాడో, ఎప్పుడెప్పుడు వస్తున్నాడో రవికి ఏమాత్రం తెలియదు. కాని ఆనాటి పరిచయం తరువాత తరచుగా ఒక వేళంటూ లేకుండా ఇంటికి రావడం మొదలైంది. అప్పటి నుండి ఇంట్లో అతను రవికి చాలాసార్లు కనబడడం మామూలైంది.

మాధవరెడ్డి ఎప్పుడు తన ఇంటికి వచ్చినా శృతి ఏ పనిలో వున్నా అతన్ని సాదరంగా ఆహ్వానించి తన పని వదిలేసి అతనితో కూర్చునేది. అతనితో ఎంతసేపు కూర్చునేదో, ఎప్పుడు అతనితో బయటికి వెళ్ళేదో, ఎప్పుడు తిరిగి ఇంటికి వచ్చేదో ఆమెకే తెలిసేది కాదు. చదువు కారణంగా వారి సాహచర్యం మైత్రి నుండి అనురాగం, ఆత్మీయత, ఆప్యాయతల మజిలీలు దాటి ఎంతో ముందుకు వెళ్ళిపోయింది. ఆదివారాలు, సెలవు రోజుల్లో క్లాసులకని యూనివర్సిటీకి వెళ్ళడం, నోట్స్ తీసుకోవడానికంటూ అతనింటికి వెళ్ళడం, పరీక్షల తయారీ, లైబ్రరీకెళ్ళడం ఇలా రకరకాల కారణాల వల్ల శృతి చాలాకాలంగా ఇంటికి దూరంగా ఉండడం మొదలైంది. ఇలా ఎన్నో రాత్రులు ఇంటికి ఆలస్యంగా రావడం కూడా పరిపాటైపోయింది.

ఓరోజు రాత్రి శృతి పదకొండుంబావుకు ఇంటికి వచ్చింది. కాలింగ్ బెల్ విని రవి తలుపు తీసాడు. శృతి ఇంట్లోకి రాగానే తలుపు గడియవేస్తూ, "ఇంత రాత్రి వరకు ఎక్కడ తిరుగుతున్నావ్?" రవి ప్రశ్నించాడు. ఆ కంఠంలో కాఠిన్యం ఉంది.

"తిరగడమేమిటి? ఒక చాప్టరు అర్థం కాకుండా ఉంటే మాధవరెడ్డి గారింటి కెళ్ళాను' నింపాదిగా బదులిచ్చింది శృతి.

"ఇంకాసేపు చదువుకొని అక్కడే పడుకోలేక పోయావా? ఇక్కడేముంది నీకు", కటువుగా దెప్పి పొడిచాడు రవి.

"అంటే! మీ ఉద్దేశం", శృతి కనుబొమ్మలు ముడిపడ్డాయి. కంఠంలో ఓ రకమైన అలజడి ఏర్పడింది.

"చదువు పేరిట నువ్వెక్కడెక్కడని తిరుగుతున్నావు? ఎవరెవరితో కులుకుతున్నావ్? చదువుకి ఓ వేళాపాళా, ఇల్లూ గత్రా అంటూ ఏమీ లేదా? బజారంతా బలాదూరు తిరగడమేనా చదువంటే?" రవి కంఠం తారాస్థాయికి చేరుకుంది.

"మాటలు తిన్నగా రానివ్వండి. మీరిష్టమున్నట్లు పేలితే నేను మీ దాసిని కాను పడడానికి. నేను చదువుకుంటే మీకెందుకీర్ష్య. అయినా భార్య తనకంటే ఎక్కువ చదువుకొని వుంటే, పెద్ద హోదాలో వుంటే ఏ భర్త ఓర్వలేడు. నేను పైకి రావడం మీకు పెద్ద జెలసీ", శృతి అంతే తీవ్రంగా అంది.

"నువ్వు చదువుకోవడం నిజంగా నాకు ఈర్ష్యే అయితే ఆరోజు నువ్వు చదువుకుంటాను అని అడిగినప్పుడే నేను వద్దని చెప్పి వుంటేవాడ్ని. నువ్వు పైకి రావడం నాకు ఓర్వలేనితనం అయితే నువ్వు ఉద్యోగం చేస్తాను అన్ననాడే వీల్లేదని ఖరాఖండీగా చెప్పి వుండేవాడ్ని. అన్నట్లు చదువంటే నీ ఉద్దేశంలో షికార్లు కొట్టడమా? నిన్న సాయంత్రం నువ్వెక్కడున్నావు?" దబాయించాడు రవి.

"నిన్న నేనెక్కడికెళ్ళాను. స్కూలు నుండి వచ్చాక లైబ్రరీ కెళ్ళాను", శృతి కంఠంలో సంజాయిషీ వుంది.

"ఎందుకు అబద్ధమాడ్తావు. నువ్వు నిన్న ఆ మాధవరెడ్డితో రాత్రి ఏడింటి వరకు పబ్లిక్ గార్డెన్‌లో లేవూ? ఈరోజు ఉదయం బ్యాంక్‌లో మిత్రుడు సుబ్బారావు చెప్పాడు. నువ్వు నిన్న సాయంత్రం పబ్లిక్ గార్డెన్‌లో కనిపించావని... నీతో మరెవరో ఉన్నారని. అతనెవరని నన్నే అడుగుతున్నాడు" రవి కంఠంలో నువ్వు దొరికిపోయావులే అన్న భావం వ్యక్తమైంది.

"అవును లైబ్రరీ నుండి వస్తుండగా మార్గంలో మాధవరెడ్డి గారు కలిసారు. అటు నుండి పార్కుకెళ్ళి అక్కడ కొంతసేపు చదువుకొని ఇంటికొచ్చాను. అవునూ! పార్క్‌లోని ప్రశాంత వాతావరణంలో చదువుకుంటే తప్పేమిటో? గోరంత విషయాన్ని కొండంత చేస్తున్నారు గాని. ఈనాటి మారుతున్న సామాజిక పరిస్థితుల కనుగుణంగా మనం నడుచుకోకపోతే ఎలా? అతనిదీ తన కోర్సే గదా అని ఎప్పుడో ఒకసారి అతని దగ్గర నోట్సు తీసుకుంటే తప్పేమిటో? తన కొలీగ్‌తో ఆమాత్రం చనువుగా వుండకూడదా? అంతా మీ అనుమానం గాని! ఈ కాలంలో కూడా ఆ పాతకాలపు ఆలోచనలు- మీరూనూ! ఇదంతా మీ చాదస్తం కాకపోతేనూ!" శృతి ఎదురు ప్రశ్నలు వేస్తూ చెడామడా దులిపేసింది రవిని.

"ఓహో! ఎంత పెద్ద జ్ఞానివైపోయావు! అదేంటీ అని అడిగితే అది చాదస్తం. చూస్తూ ఊరుకుంటే ఆధునికం. నేను చాదస్తపు వెధవనా! ఏం కూశావ్?" అంటూ రవి రంకెలు వేస్తూ కోపంగా కుడి చేతిని గాల్లోకి పైకెత్తాడు.

అంతే! గాలిలోకి పైకెగిరిన చేయి పాతిన జెండా మాదిరిగా అక్కడే స్తంభించిపోయింది. రవి చేయి నిర్వీర్యమైంది. శృతి చేయి ఆ చేతిని అక్కడే గాల్లోనే పాతేసి, క్షణం తరువాత క్రిందికి విదిలించి పారేసింది.

"నన్నేం చిన్న పిల్లనుకున్నారా? తన్ని తగలేస్తే చూస్తూ

## టేబుల్‌కు అటువైపు

నువ్వు అదే మనిషివి-మాకు ఎప్పటి నుంచో తెలిసినవాడివే
కాని... తీసుకునేవాడివి యిచ్చేవాడివిగా మారుతావు
అందరితో కలిసి ప్రశ్నించేవానివి యిపుడు ప్రశ్నించబడేవానిగా మారుతావు
పాదాలను కలిపి కలిపి కలిసి నడిచేవాడివి
ప్రక్కకు ప్రక్కకు జరిగి ప్రక్కదారుల్లో ఒంటరిగా నడవడం కనబడ్తూంటుంది
చేతులు చేతులు, చూపులు చూపులు కలిసి
ఒక సమూహంగా మనం విజృంభిస్తూండడం తెలుసు నీకు
ఐతే యిపుడు ఒంటరియైన రెండు పాదాలు ఎంత తడబడ్తాయో తెలుస్తూంటుంది-
టేబుల్‌కు
ఒక బృందంగా, ఒక ఉద్యమంగా, ఒక ప్రశ్నగా ఒకవైపు మేమంతా
ఒక నిరోధకంగా, ఒక ప్రతిబంధకంగా, ఒక హూంకరింపుగా అటువైపు నువ్వు
టేబుల్‌పై లక్ష్యాలు కాగితాలపై అక్షరాలై స్తబ్దిస్తూనే ఉంటాయి
కనబడవలసిన వస్తువు కనబడకపోవడం వస్తువు తప్పు కాదు
తప్పు పొరలు కప్పిన కళ్ళదని వస్తువు చెబుతూనే ఉంటుంది
కన్నీళ్ళను వర్షిస్తున్న సందర్భాలు ప్రశ్నలు ప్రశ్నలుగా కురుస్తూంటాయి,
దుర్మార్గులైన కొడుకులూ కూతుళ్ళుంటారు గాని
దుర్మార్గులైన తల్లిదండ్రులుండరని మేమంటాం-
నువ్వు కాదంటావు
స్త్రీ నీ కోసం, నీ వెంట, ఈ దేశం, ఆ దేశం, ఏ దేశమైనా వస్తుందనీ
స్త్రీ అంటేనే వసుధని మేమంటాం-
నువ్వు కాదంటావు
కనుపాపలను రెప్పలు రెక్కలై కప్పి కాపాడుతాయంటాము మేము
కలలే లేనపుడు కనుపాపలెందుకూ, రెప్పల రెక్కలెందుకంటావు నువ్వు
అవతరించవలసిన జీవితమూలాల గురించి మేము పోరాడ్తూంటాము
అంతరించవలసిన అనివార్యతల గురించి నువ్వు చెబ్తూంటావు
మరణం జననానికి బీజమని మేము సిద్ధాంతీకరిస్తూంటాము
మరణమొక్కటే సత్యమని నువ్వు శాసనీకరిస్తూంటావు
టేబుల్‌కు మాతో పాటు యిటువైపు ఉన్న మనిషివి
కళ్ళద్దాలు పెట్టుకుని అటు దిక్కు మారగానే చూడు
నువ్వు సూర్యుడు పడమట ఉదయిస్తాడని 'ఫర్మానా' జారీ చేస్తున్నావు
కాగితాలు సిగ్గుతో అక్షరాల్లో ఆత్మార్పణం చేసుకుంటున్నాయి.

-రామా చంద్రమౌళి

ఊరుకోవడానికి" విశ్వరూపం దాల్చింది శృతి.

"అంటే నువ్వు ఎవడితో కులికినా చూస్తూ ఊరుకోవాలంటావ్?" రవి తిరగబడ్డాడు.

"దొంగకు దొంగ బుద్ధులు కాకుంటే ఇంకే ముంటాయి. అయినా మీ మగాళ్ళంతా ఇంతే. భార్యల్ని తిట్టి–కొట్టి నోరు మెదపకుండా చేసి వంటింట్లో బంధించేది చాలక, తను మాత్రం తాగి– తందనాలాడ్తూ వీధి కుక్కకు మల్లే చొంగ కారుస్తూ ఆ ఇంటా– ఈ ఇంటా చొరబడి, తన ఇల్లు గుల్లచేసి మహా నీతులు వల్లిస్తారు. నా దగ్గర పనికి రావు మీ శ్రీరంగనీతులు" శృతి అగ్గిమీద గుగ్గిలమైంది.

"అంటే నేనంత చరిత్రహీనుడ్ననా నీ ఉద్దేశం? నేనెక్కడా బయట తిరగనందే నువ్వెలా చెప్పగలవు? నన్నంత నీచంగా ఎలా చిత్రిస్తావ్?" రవి బుసకొట్టాడు.

"మీరు నన్నెలా కులటన్నారు? ఏం జూసి మీరు నా మీదంత పెద్ద అభాండం వేశారు. మీ ఇంటి దివాళాకోరుతనం చూసి నాలుగు రాళ్ళు సంపాదించాలని కాదా నేనుద్యోగం చేసేది? అప్పట్లో ఏముందని ఇంట్లో. ఇల్లంతా బోసిపోయినట్లు ఉండేది కాదా? అవసరమైన సామానైనా ఉండిందా ఇంట్లో? ఏనాడైనా తిండైనా తృప్తిగా తిని ఎరుగుదుమా? ఎప్పుడూ సప్పిడి కూడేగాని, ఎన్నడైనా నీసు చచ్చి ఏడ్చిందా ఇంట్లో? ఇల్లంతా నిండుగా ఉందంటే నేను కష్టపడింది కాదా? ఉద్యోగం చేస్తున్నది చాలక రోజూ ప్రొద్దున, సాయంత్రం ఒళ్ళంతా హూనం అయ్యేట్లు ఇంటి చాకిరీ చేసుకుంటూ, పిల్లల్ని సవరిస్తుండేది నానా మాటలు పడడానికేనా?" అంటూ శృతి చివరి అస్త్రం ప్రయోగించింది. ఏడుపు లంకించుకొంది.

ఈ అస్త్రం రవిపై బాగా పనిచేసింది. అగ్నిపై నీళ్ళు జల్లినట్లైంది. రవి కోపం తీవ్రత తగ్గింది. అటుఇటూ చూసాడు. ఈ గొడవకి పిల్లలిద్దరూ ఎప్పుడు నిద్ర నుండి లేచి అక్కడ చేరుకున్నారో గాని టీవీ సీరియల్‌లోని ఒక రసవత్తర ఘట్టాన్ని తిలకిస్తున్నట్లు ఉండిపోయారు. ఇంక రవికి అక్కడ ఉండాలనిపించలేదు. ముఖం కడుక్కో వచ్చన్న ఆలోచనతో బాత్‌రూంకెళ్ళాడు. పిల్లలిద్దరూ తమ గదిలోకెళ్ళారు. శృతి ఏడుస్తూనే బెడ్ రూంకు వెళ్ళిపోయింది. చాలాసేపటి నుండి రణరంగంగా మారిన ఆ హాలు నిశ్శబ్దతను సంతరించుకొంది.

ఆరోజు మొదలు భార్యాభర్తల మధ్య పెళ్ళైన కొత్తలో ఉన్న అనురాగం, ఆత్మీయత, అనుబంధం మృగ్యమై పోయాయి. ఒకరికొకరు ఇంట్లో ఎదురుపడడానికే జంకుతున్నారు. ఎవరి పని వారు చేసుకుపోతున్నారు. ఒకరితో మరొకరికి అతి ముఖ్య అవసరమేదైనా ఉంటే పిల్లల చేత చెప్పించి అయిందనిపిస్తున్నారు. రోజులు గడిచిపోతున్నాయి. జీవితం సాగిపోతోంది. కాని అంతా యాంత్రికమయం అయిపోయింది. ఆ ఇంట్లోని వారంతా రొటీన్ జీవితానికి అలవాటుపడ్డారు.

ఉన్నట్లుండి ఒకరోజు హఠాత్తుగా మాధవరెడ్డి శృతి వాళ్ళింటికొచ్చాడు. సుమారు రాత్రి ఏడు కావస్తోంది. గేటు తీసి లోపలికి ప్రవేశించగానే డ్రాయింగ్ రూంలో రవి తారసపడ్డాడు. మాధవరెడ్డి చేతిలో స్వీట్స్ డబ్బా ఉంది.

"నమస్కారమండి" అంటూ గదిలోకి వచ్చాడు మాధవరెడ్డి.

"నమస్కారం. శృతి లోపలుంది" అన్నాడు రవి.

"కంగ్రాట్స్ సార్! శృతి ఎం.ఎ.లో పాస్ అయింది. స్వీట్స్ ఇచ్చి వెళ్దామని వచ్చాను" మర్యాదగా ఉల్లాసంగా చెప్తూ మాధవరెడ్డి స్వీట్స్ డబ్బాను రవి చేతికందించాడు.

"థాంక్స్", స్వీట్స్ డబ్బా అందుకున్నాడు రవి నవ్వు ముఖంతో. ఆ నవ్వులో ఎంత సహజత్వం వుందో, ఎంతవరకు తెచ్చిపెట్టుకున్న నవ్వు వుందో చెప్పడం కష్టం.

మర్యాద కోసమైనా అతని రిజల్టు అడగడం భావ్యమని, "అన్నట్లు మీరూ పాస్ అయి వుంటారు, అవునా?" అడిగాడు రవి నెమ్మదిగా.

"అఫ్‌కోర్స్! నేనూ అయ్యాననుకోండి. కాని శృతి గారే నా కంటే ఎక్కువ మార్కులు సంపాదించారు. తనకేమో 55% మార్కులు వస్తే, నేనేమో 52% మార్కులతోనే సంతృప్తి పడవలసి వచ్చింది" అదో గొప్పగా అమితోత్సాహంతో విన్నవించుకున్నాడు మాధవరెడ్డి.

"నే వెళ్ళొస్తానండి" అంటూ శృతిని కలవకుండానే మాధవరెడ్డి వెళ్ళిపోయాడు.

మాధవరెడ్డి వెళ్ళిపోయాక రవి తన మెడను కుర్చీ వెనక్కి ఆనించి పై కప్పుకేసి చూస్తూ ఆలోచిస్తున్నాడు. శృతి తను పాసైన విషయం చెప్పనే లేదు. నిజమే! ఆమెకు ఆ అవసరం లేదు. ఇలాంటి విషయాలు తనకు కావలసిన వాడు, తనవాడు అనుకొనే వ్యక్తికి, తన సంతోషాన్ని సమంగా పంచుకొనే వాడికి చెప్పడం జరుగుతుంది. మరి తనో!!

ఈసారి మాధవరెడ్డి ప్రోద్బలంతో తను, శృతి ఇద్దరూ ఎం.ఇడి.లో చేరారు. వీళ్ళకి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో అవకాశం లభించింది. శృతి ఈ విషయమై భర్త అనుమతి తీసుకోలేదు. అతనికి చెప్పనూ లేదు. ఆ అవసరం లేదనుకుంది శృతి. ఆ సంవత్సరమంతా కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ అని, ఏవో క్లారిఫికేషన్స్ అనీ, రెక్టిఫికేషన్సూ అనీ, పరీక్షల తయారీ అనీ, పరీక్షలనీ ఇద్దరికీ తిరుపతి యాత్రతోనే సరిపోయింది.

రవి ఇదంతా చూస్తూ కూడా గుడ్డివాడై పోయాడు. ఒకటి రెండుసార్లు చెప్పబోయి తమాయించుకున్నాడు. పర్యవసానం తెలుసు. చెప్పి నోరు పారేసుకోవడం కంటే ఏముంది. శృతి తనకంటే ఎంతో ఎత్తుకు ఎదిగిపోయింది. తనకంటే ఎక్కువ చదివింది. చదువుతోందీను. ఎంతో జ్ఞానాన్ని సంపాదించింది. ఆమె నోటి ధాటికి, తర్కానికి, చెప్పే విధానం ముందు తను నిలబడలేడు. తన స్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన వుంది. అదే శృతి దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు పయనిస్తోంది. రవిలో ఆత్మన్యూనతా భావం చోటు చేసుకుంది. శృతి ముందు తను మరుగుజ్జు అన్న భావన స్థిరపడింది.

రవి అంతా చూస్తూ చూడనట్లున్నాడు. అడగాలని వున్నా అడగలేకున్నాడు. అందుకే తన నోరు మూసుకొని ఉన్నాడు. కాని మంది నోరు మూయలేదే! ఇంతకాలం లేని సమస్య ఈ మధ్య క్రొత్తగా వచ్చిపడింది. తను ఎవర్ని చూసినా తన గురించే గుసగుసలాడ్తున్నట్లు, తన ముఖం మీదే నవ్వుతున్నట్లనిపిస్తోంది. ఆఫీసులోనూ, తను తృణప్రాయంగా చూడబడుతున్నాడు. వారి దృష్టిలో ఎందుకూ పనికిరాని వెధవైపోయాడు. తనంటే అందరికీ చులకనే. ముందు ఆదరించిన వారు కూడా ఇప్పుడు నీ లెక్కేమిటి అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. నిజమే మరి! వైవాహిక జీవితపు తొలిరోజుల రవికి ఇప్పటి రవికి పోలికే లేదు. ఎప్పుడూ ఏదో ఒక ఆలోచనలో ఉంటూ తనలో తనే ఏదేదో గొణుక్కుంటూ మానసిక ఒత్తిడికి లోనయ్యాడు రవి.

ఈ మధ్య రవి బ్యాంక్‌లో కూడా సక్రమంగా డ్యూటీ చేయలేకపోతున్నాడు. గత కొన్ని రోజులుగా సాయంత్రం లెక్కలు సరిచూసినప్పుడు క్యాష్ తక్కువ వస్తోంది. మొన్న ఒకరోజు ఏకంగా మూడు వేల చిల్లర క్యాష్ తగ్గింది.

## పులకరించెను దీపాల పొదలు నేడు

అదె గనుడు పేరుకొన్న మాయాంధకార జలధిపై దేవె దివ్వెల కులుకు నవ్వు
కాల మర్మంబులోని యద్గాథ మహిమ యెడద నుదయించె రాగ ఛాయలుగ దీరి!
లలిత చలితోద్భవంబైన లాస్యరవమొ శ్యామలా మయసిత పరిస్పర్శనంబొ
కులుకు చున్నట్టి దీపిక కుట్మలించె వేల వెలుగుల జాలువా వెడదగట్టి!
జగతి కంతకు నుత్సాహశక్తి కలిగె చీకటింటిని తోచెగా చిన్నివెల్గు
సకల దీపమ్ములీ రహోజగతి యందు తిరుగుచున్నవి చుక్కల తీరువోలె!
దీపికా తతులవి నవ్వ దీధితులను అల్లుచున్నవి చూచి యానందపడుదు
స్వర్ణ పంక్తులతోడ భాస్వన్మయూఖపాళి చిలికించుచుండె నభస్సునందు!
వెన్నెల తీవ చాలువలె వెన్కగ నేలకు డిగ్గివచ్చి–ఈ
చిన్నరి పేద కొంపలకు చేరిన దీపము మిన్ను మెక్కుచున్
పొన్నలు పూచినట్టు ఎద పొంతల కాంతులు కాన్కవెట్టగా
నిన్నటి రోజు లోలుపకు నెయ్యము తోచును గాదె నేడెగా!
వేల వేల కాంతులనాత్మ పారవశ్యమందు నిలకడ పారెడు భావమట్లు
ఏకమయి నేడు మంగళ మృదులమయిన అమల రూపాత్మ సాంగత్యమాడుకొనును!
కాంతి కురిసినది దీపికా క్రమములందు దైవమే శీతరమ్య సత్యంబు సుమ్ము
అస్ఖలితమైన జ్యోతిర్మయ స్వరూపి పర్వదేవత చివరంట మనలగాచు!
పులకరించెను దీపాల పొదల యెదలు బ్రదుకు పుష్పముల్పోసిట భక్తి పట్టి
పరవశంబగు తనువుతో ప్రణుతిసేయ కనుల పండువు చూతురు కదలి రండు!!

-సాంధ్యశ్రీ

బ్యాంక్ మేనేజర్ పిలిపించి మందలించాడు కూడా.

'గోరు చుట్టు మీద రోకలి పోటు' అన్నట్లు ప్రస్తుత పరిస్థితులలో నిలద్రొక్కుకోవడమే కష్టంగా ఉంటే రవికి మరో బరువైన తప్పించుకోలేని బాధ్యత నెత్తిన పడింది. అదే వంట పని. పిల్లలను చూసుకునే బాధ్యత. ఈ సంవత్సరం శృతి ఎం.ఇడి. వెనకపడి ఇంటిని, ఇంట్లోని మనుషులను వారి మానాన వారిని వదిలేసింది. ప్రొద్దున, సాయంత్రం వంట, పిల్లలకు టిఫిన్లు పెట్టడం, వాళ్ళను స్కూలుకు పంపడం నిత్యం అదనపు కార్యక్రమమైంది. రవికి చేయక తప్పదు. చేస్తున్నాడు. కాకపోతే ఎలాంటి ఇమోషనల్ ఫీలింగ్స్ లేని రోబోగా మారిపోయాడు. పిల్లల చదువులు పూర్తిగా దెబ్బతిన్నాయి. వాళ్ళని పట్టించుకునే నాధుడే లేకుండాపోయాడు. గతంలో వాళ్ళ తరగతిలో ఐదు లోపు వుండే వాళ్ళ ర్యాంకు ఇప్పుడు ఇరవై అయిదు నుండి ముప్ఫయి మధ్యకి పడిపోయింది.

ఓరోజు శృతి ఎం.ఇడి. పరీక్షలు వ్రాసి ఇంటికి వచ్చింది. కొన్నాళ్ళకి ఆమె స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోట్ అయ్యింది. పరీక్షలు బాగా వ్రాయడం, పదోన్నతి లభించడం శృతికి ఎంతో ఆనందంగా ఉంది. అహం ఆమెను ఆవహించింది.

ఆనాడు రాత్రి పది గంటలకు కాలింగ్ బెల్ మ్రోగింది. రవి తలుపు తీశాడు. ఎదురుగా శృతి. రోడ్డు మీద స్కూటర్‌పై మాధవరెడ్డి శృతికి టాటా చెప్పి వెళ్ళిపోయాడు. శృతి లోపలికి రాగానే, "ఇప్పుడు చదువేం లేదు గదా, ఇంత రాత్రికి ఎక్కడి నుండి వస్తున్నట్లు" రవి మృదువుగా అడిగాడు.

"ఏ! అన్నింటికీ సంజాయిషీ ఇవ్వాలా?" నిర్లక్ష్యంగా చూస్తూ చకచకా లోపలికి వెళ్ళిపోయింది శృతి. రవి తలుపు గడియవేసి గమ్మున లోపలికి వెళ్ళిపోయాడు.

మరునాడు సాయంత్రం రవి ఇంటికి వచ్చేసరికి హాల్లో శృతి, మాధవరెడ్డి కూర్చొని వున్నారు. టీవీ ఆన్‌లో వుంది. ఈ టీవీలో కాబోలు ఏదో కార్యక్రమం వస్తోంది. టీ పాయ్ నిండుగా సర్దబడి వుంది. టీ పాయ్‌పై ఓ ప్రక్క స్వీట్స్ డబ్బా మూత తీసి వుంది. ఖలాఖన్ ముక్కలు, అరటి పళ్ళు, లిటిల్ హార్ట్స్ బిస్కట్లు, సమోసాలు, బూంది వేరువేరు ప్లేట్లలో సర్ది ఉంచబడ్డాయి. మరోప్రక్క టీ ఫ్లాస్క్, రెండు ఖాళీ కప్పులు ఉన్నాయి.

రవి హాల్లో అడుగు పెట్టేటప్పటికి ఇద్దరూ ఏ విషయం మీదనో పకపకా నవ్వుతున్నారు. రవిని చూడగానే నవ్వుల జల్లు ఆగిపోయింది. నిండుగా సర్దబడి వెక్కిరిస్తున్న టీ పాయ్, అక్కడ వ్యాపించబడి వున్న వాతావరణం చూశాక రవి ఒళ్ళు మండింది. రవి తనకు తాను సంబాళించుకోలేకపోయాడు. ఎన్నాళ్ళ నుంచో అడుగు భాగంలోకి అణచి త్రొక్కబడ్డ ఆవేశపు లావా బయటకు చిమ్మింది.

"వీధి కుక్కలాగా పరాయి స్త్రీల వెంబడి తిరుగుతూ ఎందరి సంసారాలు నాశనం చేస్తావు. సిగ్గు-లజ్జ లేకపోతే సరి!" మాధవరెడ్డి నుద్దేశించి ఆవేశంగా అరిచాడు రవి.

"మాటలు జాగ్రత్తగా రానీ... కుక్క నక్క అనటానికి నువ్వెవరు? నేను ఆమె వెంటబడ్డానా... ఆమె నా వెంట తిరిగిందా! అడుగు నీ భార్యను. అయినా పెళ్ళాన్ని అదుపులో వుంచుకోవడం చాతగాక మందిమీద ఎగిరితే ఏం లాభం? తప్పు తన దగ్గరుంచుకొని మందినంటే ఎవరూరుకుంటారు?" సోఫా నుంచి లేచి ఛీ కొట్టాడు మాధవరెడ్డి.

"నువ్వెవడ్రా నాకు చెప్పడానికి- గెట్ అవుట్" గట్టిగా అరుస్తూ రెచ్చిపోయి టీపాయ్ మీదున్న సామాగ్రినంతా చెల్లాచెదురు చేసాడు రవి.

శృతి రవి అవతారాన్ని చూసి ఏం జరుగుతోందో అర్థంకాక నోట మాట రాక శిలా ప్రతిమలా నిలబడిపోయింది ఓప్రక్క. అదుపు తప్పుతున్న పరిస్థితిని గ్రహించి మాధవరెడ్డి రవిని కోపంగా చూస్తూ పళ్ళు పటపట కొరుకుతూ అక్కడి నుండి తప్పుకున్నాడు. అప్పటికి గాని శృతి తేరుకోలేకపోయింది. పరిస్థితిని అవగాహన చేసుకొని తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించింది.

"ఇంటికొచ్చిన అతిథికిచ్చే మర్యాదేనా ఇది? సహ ఉద్యోగి అని చూడకుండా, మంచి హోదా, పరపతి ఉన్న వాళ్ళతో ప్రవర్తించే తీరూ ఇదేనా? సంస్కారం లేని మనిషెందుకూ? ఇంగిత జ్ఞానమైనా ఉండక్కర్లా? ఛీ!" చీదరించుకుంది శృతి.

"ఇదేమైనా సాని కొంపనుకున్నావా? నీ ఇష్టం వున్న వాడ్ని రప్పించి తైతక్కలాడడానికి" రవి ఎదురుతిరిగాడు.

"నేను ప్రమోషన్ పొందిన సందర్భంగా ఒక సహోద్యోగిని ఇంటికి ఆహ్వానిస్తే ఓర్వలేక మనస్సులోని కుళ్ళునంతా ఆయన ముందు వెళ్ళగక్కాలా? ఏం! భార్య సుఖసౌఖ్యాలు, మంచిచెడూ పట్టించుకోని మీరూ ఓ భర్తేనా?! థూ!" రవి మొహం మీద ఉమ్మేసి గిర్రున తిరిగింది శృతి.

"ఆగు...!" పిచ్చోడిలా అరిచాడు రవి. వెళ్ళబోతున్న శృతి కాళ్ళకు బంధం పడ్డట్లు అక్కడే ఆగిపోయింది.

"నా ఓపికనింకా పరీక్ష పెట్టకు. ప్రతిదానికీ ఓ హద్దంటూ ఉంటుంది. ఇక నేను నీతో వేగలేను. ఈ ఇంట్లో ఉంటే నువ్వైనా ఉండాలి, లేకపోతే నేనైనా ఉండాలి. అంతే!" అన్నాడు రవి ఓ నిర్ణయానికి వస్తున్న వాడిలా.

"మరి మీ పిల్లలూ...", శృతి పూర్తి చేయకముందే రవి అడ్డు తగిలాడు.

"నా పిల్లలూ అంటున్నావు. నీ పిల్లలు కారా?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు రవి.

"ఏం! వాళ్ళు మీ పిల్లలు కాదంటారా?" వ్యంగ్యంగా ఎదురు ప్రశ్న వేసింది శృతి.

"వాళ్ళు నా పిల్లలు కావచ్చు, కాకపోవచ్చు. కాని నీ పిల్లలు కాకపోవడానికి వీల్లేదు. ఏమంటావు?" అన్నాడు రవి.

"అంటే! మీ ఉద్దేశం!" ఉద్రేకంగా ఎదురు తిరిగింది శృతి.

"వాళ్ళు మన పిల్లలు. నువ్వు వాళ్ళను నా దగ్గర వదలాలనుకుంటే నాకెలాంటి అభ్యంతరం లేదు" ప్రశాంతంగా బదులిచ్చాడు రవి.

"విషయం ఇంత దూరం వచ్చాక నేనూ తగ్గే ప్రసక్తి లేదు. నేనూ దేనికైనా సిద్ధమే" తన అహాన్ని కాపాడుకుంది శృతి.

"సరే అయితే! నేనాలోచించి ఓ వారంలోగా నా నిర్ణయం చెప్తాను" రవి హాల్లోనే సోఫాలో కూలబడ్డాడు.

శృతి రూంలోకెళ్ళిపోయింది.

★★★

గతం సినిమా రీలులా గిర్రున తిరిగింది. రీలు అయిపోయింది. రవి కళ్ళు తెరిచి గోడ గడియారం వైపు

## చెప్పాలని...!

**నా** మనసేమిటో నీకు చెప్పాలని అనిపిస్తుంది.
ఎవరినైనా ప్రేమించడంలో ఇంత గొప్ప అనుభూతి ఉంటుందని
ఇన్నాళ్ళు కలలోనైనా ఊహించలేదు.
నీ సాహచర్యం అది కొద్దిసేపైనా సరే!
కనురెప్పలు తెరచినా కరిగిపోతుందని బెంగపడే కలలా అనిపిస్తుంది.
తెల్లవారు ఝామున వెన్నెలలో నీ కోసం నేను వస్తున్నప్పుడు
నీవు ఆదమరచి నిద్రిస్తున్న ఇంటి నుండి వచ్చే
నీ శ్వాస పరిమళంతో నన్ను నేను పలకరించుకొంటాను.
నన్ను నిలువెల్లా తాకుతున్న మంచు కూడా
నీ చేతుల స్పర్శలా వెచ్చదనాన్ని కలిగిస్తుంది.
నీకు ఎలా చెప్పను?
నా నువ్వు అంటే, ఒక అలలా వచ్చి, కళ్ళ మీద పలుకరించే ఒక మధుర స్వప్నం.
నా నువ్వు అంటే, పడమటి ప్రమిదలో, సాయం సంధ్య కలిగించే చిరువెచ్చదనం.
నా నువ్వు అంటే, మనసంతా మైకంలా చుట్టేసే ఆనందపుటనుభూతి.
నువ్వుండగా ఈ ప్రపంచంలో నాకేదీ వద్దు
ప్రేమంటే ఒక జీవితకాలపు అనుభూతి
జాలువారుతున్న మంచు బిందువు కూడా గొంతు విప్పి పలికే భావోద్వేగం.
జీవితాంతం ప్రేమకు గుర్తుగా నీ గుండెల్లో
నిశ్శబ్దంగా కదలకుండా ఉండిపోవాలని అనిపిస్తుంది.
కానీ నాకు తెలుసు...
కడలిలో ఎగిసే ఎన్నో అలల్లో నేను ఒక అల మాత్రమే అని
నాకు తెలుసు అయినా నీ కోసం నేను
నా చివరి క్షణం వరకూ ఎదురు చూస్తానని నీకు చెప్పాలని ఉంది.

-బి. జ్యోతిర్మయి

చూసాడు. గడియారం నాలుగు పది చూపుతోంది. రవి లేచి బాత్‌రూం కెళ్ళాడు.

ఈ సంఘటన తరువాత భార్యాభర్తల మధ్య మాటలు ఆగిపోయాయి. ఒకర్నొకరు తప్పుకొని తిరుగుతున్నారు. హాల్లోని సోఫాయే రవి పక్కగా మారిపోయింది. శృతి వంటా వార్పు చేసి డిష్‌లన్నీ డైనింగ్ టేబుల్‌పై పెట్టేస్తుంది. రవి తన టైం ప్రకారం అక్కడికెళ్ళి భోజనం అయిందనిపిస్తాడు. వాళ్ళది అపరిచిత మూగ వ్యక్తుల ప్రవర్తన. అదొక చిత్రవిచిత్ర వాతావరణం. చూస్తుండగానే వారం గడిచిపోయింది.

గత వారం రోజులుగా రవి ఇదే ఆలోచిస్తున్నాడు. కర్తవ్యం ఏమిటా అని. కాని ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాడు. వారం గడిచిపోయింది. మరో రెండు-మూడు రోజుల సమయమిచ్చింది శృతి. ఈలోగా ఏదో ఒకటి తేల్చాలి. దీన్ని ఎంత తొందరగా తేల్చితే అంత మంచిది ఇద్దరికీనూ. కాని ఎలా?!

రవి ఆలోచనలు భిన్న కోణాలను స్పృశిస్తున్నాయి. ఇల్లు, భార్య, పిల్లలు, బంధువులు, ఇరుగు-పొరుగు, ఆఫీసు, గత జీవితం, భవిష్యత్తు ఇలా విభిన్న దిశలుగా పయనిస్తూ హత్య, ఆత్మహత్య వరమే వచ్చి ఆగిపోయాడు రవి. అవును! ఆత్మహత్య చేసుకుంటే!! ఇంతటి హీనమైన బ్రతుకెందుకు. అంతలోనే పిల్లల అమాయకత్వం నిండిన మొహాలు రవి కళ్ళ ముందు కదలాడాయి. ఇప్పటికే పిల్లలు భార్యాభర్తల గొడవలో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. వాళ్ళ వ్యక్తిత్వ వికాసానికి అవరోధం ఏర్పడిన వాతావరణం. వాళ్ళు దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. వాళ్ళు చేయని నేరానికి శిక్షననుభవిస్తున్నారు. నో! ఇది పరిష్కారం కాదు. రవి అదే పనిగా ఆలోచిస్తున్నాడు.

ఓరోజు ఉదయం రవి ఆఫీసుకు వెళ్దామని తయారై తల దువ్వుకుందామని అద్దం ముందు నిలబడ్డాడు. అంతే. అక్కడే కదలకుండా స్థాణువైపోయాడు. అంతసేపు అద్దం ముందు నిలబడింది ఎప్పుడూ లేదు. తన యవ్వనావస్థలో కూడా అద్దంలో తన రూపాన్ని అంతసేపు పరీక్షగా చూసినట్లు గుర్తు లేదు. ఆరోజు అద్దంలో తన రూపం తనకే వికృతంగా అగుపించింది. రవి నమ్మలేకుండా ఉన్నాడు. ఎప్పుడు తన మొహం ఇంత కళావిహీనంగా తయారైందో స్పృహ లేదు. కళ్ళ క్రింది భాగం త్రాగిన వాడి కళ్ళలా ఉబ్బిపోయాయి. చెవులపై భాగంలో, కణతల వద్ద వెండి పుట్టుకొచ్చి సన్నని దారాల్లా రూపుదాల్చింది. మీసాలు తెల్లబడుతున్నాయి. ప్రకాశరహితమైన కళ్ళు. లొట్టలుబోయిన చెంపలు. ముందుకు తోసుకువస్తున్న పొట్ట. ఇంకా అక్కడే ఉంటే వికారం వచ్చేట్లుగా ఉంది. రవి అద్దం ముందు నుండి కదిలి ఆఫీసుకు బయలు దేరాడు.

మార్గంలో ఇదే ఆలోచన. మాధవరెడ్డి రూపం రవి కళ్ళ ముందు కదలాడింది. సన్నగా, ఆరోగ్యంగా ఎంతో ఆకర్షణీయంగా ఉంటాడు. టక్ చేసిన ఆ రూపం ఎంతో అందంగా ఉంటుంది. చిలిపి కళ్ళు, చలాకీతనం. చొచ్చుకుపోయే స్వభావం. నవ్వుముఖం, హాస్యప్రియత్వం. మంచి హోదా, ఉన్నత చదువులు, గొప్ప పరపతి, డబ్బున్నవాడు... వీటన్నిటినీ మించి బ్రతకనేర్చినవాడు. మరి తను! నో... నో... పోలికే లేదు. తను ఈ కాలపువాడే అయినా బూజుపట్టిన భావాలు కలవాడు, జిడ్డు మొహం, సీరియస్‌నెస్, ముడిపడే నొసలు, కఠోర కంఠం, బిడియం, ఆత్మన్యూనత, మూడీ... వీటన్నిటినీ మించి బ్రతకలేని వాడు. అయినా తనుమాత్రం తన పరిధిలో శృతికి ఎన్నడూ ఏ లోటు రానివ్వలేదు. ఏ చేటు చేయలేదు. నిజానికి తను శృతిని ఎన్నడూ ఎలాంటి చిన్న చూపూ చూడలేదు. కలలోనైనా ఆమె చెడు కోరి వుండడు. కాకపోతే తన పరిధి మరీ చిన్నదైంది. అందుకే అది శృతిని తనలో ఇముడ్చుకోలేకపోయింది. శృతి పైచదువులు చదివి సమాజాన్ని, సామాజిక స్థితిగతులను పూర్తిగా అవగాహన చేసుకొని, తదనుసారం నిండుదనంతో సహజంగా ముందుకు కదిలిపోతోంది. కాని తనుమాత్రం కూపస్థ మండూకంలా ఉండిపోయాడు. మారుతున్న పరిస్థితుల కనుగుణంగా తను మారలేక పోయాడు. మారలేకపోతున్నాడు. రవి శృతిని అర్థం చేసుకుంటున్నాడు. నేటి పరిస్థితులలో శృతి ప్రవర్తనలో అసహజత లేదనిపించింది.

రవి బ్యాంకుకు చేరుకున్నాడు. కాని మనసు అదుపులో లేదు. పనిలో నిమగ్నత లేదు. తల బరువైపోయింది. నొప్పి మొదలైంది. ఆరోజు సెలవుపెట్టాడు. మనస్సంతా చికాకుగా ఉంది. ఇంటికి వెళ్ళాలనిపించలేదు. బ్యాంకులోనే లంచ్ తీసుకొనే గదికెళ్ళి బెంచిపై పడుకున్నాడు. లంచ్ సమయంలో సుబ్బారావు రవిని లేపి క్యాంటీన్‌కు తీసుకెళ్ళాడు. ఇద్దరూ టిఫిన్ చేసి టీ తాగారు. రవి పరిస్థితి గ్రహించి కూడా సుబ్బారావు అతన్ని కదపలేదు. రవి కూడా ఏమి చెప్పలేదు. రవి బ్యాంకుకెళ్ళి బెంచీపై మళ్ళీ పడుకున్నాడు. సుబ్బారావు తన పనిలో నిమగ్నమయ్యాడు. సాయంత్రం బ్యాంక్ పని అయ్యాక సుబ్బారావు రవిని వెంటబెట్టుకొని క్యాంటీన్‌కొచ్చాడు.

"కొన్నిరోజులుగా చూస్తున్నాను. ఏదో పోగొట్టుకున్న వాడిలా ఎంతో దిగాలుగా ఉంటున్నావు. ఏమిటి నీ ప్రాబ్లం. ధైర్యంగా ఉండాలే గాని ఇలా బెంబేలు పడితే సమస్య పరిష్కారమయ్యేది ఎలా", కాఫీ త్రాగుతూ సుబ్బారావు రవిని అనునయంగా సముదాయించాడు.

ఈపాటి ఆప్యాయతకు రవి కొంత ఊరటపడ్డాడు. కాని ఏమీ చెప్పలేదు.

సుబ్బారావు క్యాంటీన్ నుండి నేరుగా బ్యాంకు ఆవరణలో ఈ మధ్యే క్రొత్తగా వేసుకున్న షటిల్ కోర్టుకు తీసుకెళ్ళాడు రవిని.

"రోజూ ఓ గంటసేపు షటిల్ ఆడుకుంటే ఇంత వ్యాయామమూ అవుతుంది, ఆడుకున్నంతసేపు ఏ ఆలోచనా దరిచేరదు. మనస్సు ప్రశాంతంగా, ఉల్లాసంగా ఉంటుంది" రవిని ఉత్సాహపరిచాడు సుబ్బారావు.

చెరొక రాకెట్ తీసుకొని కోర్టులో దిగారు. ఆడినంత సేపు టైమే తెలియలేదు. రవి ఇల్లు చేరేసరికి రాత్రి ఎనిమిది ముప్పావు అయింది. తిన్నగా బాత్‌రూంకెళ్ళి షవర్ విప్పి స్నానం చేశాడు. డైనింగ్ టేబుల్ దగ్గరకెళ్ళి ఇంత తిని హాలులోని సోఫాలో పడుకొని కళ్ళు మూసుకున్నాడు. దోమల్లా మళ్ళీ ఆలోచనలు రవిని ముసురుకున్నాయి. ఎలాగైనా ఓ నిర్ణయానికి రాక తప్పదు అనుకొంటూ పడుకున్నాడు.

షటిల్ ఆడి అలిసిపోయినందువల్లనో, రాత్రి తలస్నానం చేసి ఫ్రెష్ అయినందువల్లనో గాని ఈమధ్య కాలంలో రవి ఇంత చక్కని గాఢ నిద్రపోయి ఎరగడో.

కౌసల్యా సుప్రజా రామ! పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూల! కర్తవ్యం దైవమాహ్నికం
ఉత్తిష్ఠోత్తిష్ఠ గోవింద! ఉత్తిష్ఠ గరుడధ్వజ
ఉత్తిష్ఠ కమలాకాంత! త్రైలోక్యం మంగళం కురు!!

అలా ఎంతసేపు పడుకొనేవాడో గాని శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం రవి చెవిన పడగానే సోఫాలో లేచి కూర్చున్నాడు. "సుప్రభాతం" ఇదేమిటి. ఇన్ని సంవత్సరాలుగా తనిదే ఇంట్లో వుంటున్నాడు. తనెప్పుడూ వినలేదే. గతంలో రవి మనస్సు అటువైపు లగ్నం కాలేదు. మరి ఈరోజు... భగవంతుడు ఈ దీనుడిపై జాలిపడి తనకోదారి చూపడానికి, ప్రశాంతత ప్రసాదించడానికి పిలవడం లేదు గదా! శరణు... శరణు! రవి మనస్సు దేవాలయం వైపు మళ్ళింది. రవి మరేం ఆలోచించకుండా వెంటనే సోఫా నుండి లేచాడు. బాత్ రూంకెళ్ళి పళ్ళు తోముకొని స్నానం చేశాడు. బీరువా నుండి శుభ్రమైన బట్టలు తీసి వేసుకున్నాడు.

అలవాటు ప్రకారం శృతి లేచి పాచి పని చేసుకుంటోంది. వంట గదిలో ఏదో సర్దుతోంది.

"ఇదుగో శృతీ!" సౌమ్యంగా పిలిచాడు రవి.

చాలా కాలానికి "శృతి" అన్న పిలుపు ఆ ఇంట్లో ధ్వనించింది. శృతి ఆ పలుక్కి ఉలిక్కిపడింది. శృతి నమ్మలేకపోయింది. తననేనా! అనుకుంటూ వంట గది నుండి బయటికి వచ్చింది. హాల్లో రవి నిలబడి వున్నాడు.

"నేనో నిర్ణయానికి వచ్చాను" అన్నాడు రవి మృదువుగా.

ఏం చెపుతాడో అనుకుంటూ శృతి గుడ్లప్పగించి రవినే చూస్తోంది. ఆమె నోట మాట రాలేదు.

"నువ్విక్కడే ఉండొచ్చు. కాని ఒక షరతు. ఇంతవరకు జరిగిందేదో జరిగిపోయింది. గతం మరచిపోదాం. మాధవరెడ్డి ఇక మనింటికి రావడం నాకిష్టం లేదు. నువ్వు కూడా అతడ్ని మరచిపో... పూర్తిగా మరచిపో" రవి ఆగాడు.

శృతికి ఏం చెప్పాలో తోచలేదు. మూగదానిలా అలాగే నిలబడింది.

"ఒకవేళ నువ్వు అతడ్ని మరచిపోలేని స్థితిలో వుంటే నీ దారి నువ్వు చూసుకునే హక్కు స్వేచ్ఛ నీకున్నాయి. నేను నీ దారికి అడ్డురాను. నేను కోరేది ఒక్కటే. నీ రెండు కాళ్ళను చెరొక పడవ మీద ఉంచవద్దని. అంతే! ఏదో ఒక మార్గం ఎన్నుకో. నీకు నచ్చిన, నువ్వు మెచ్చిన దారి ఎన్నుకో. నీకు లాభం జరిగేది, నువ్వు సుఖసౌఖ్యాలతో వుండగలవనుకొనేది చూసుకో" రవి మళ్ళీ కొద్దిసేపు ఆగాడు.

శృతి నుండి ఎలాంటి ప్రతిక్రియ లేదు. స్థాణువులా అక్కడే అలాగే కూరుకుపోయింది. రవినే తదేకంగా చూస్తోంది.

"ఏ నిర్ణయం తీసుకున్నా బాగా ఆలోచించుకొని తీసుకో. ఇక నీ నిర్ణయమే చివరిది. అన్నట్లు నేను గుడికెళ్ళొస్తాను" అంటూ రవి తేలికపడిన మనస్సుతో బయటికి వెళ్ళిపోయాడు.

గుడి ఎటుందో తెలియని రవి ఈరోజు గుడికి వెళ్తుండడాన్ని, అతనిలో వచ్చిన ఈ కొత్త మార్పు గురించి ఆలోచిస్తూ నిబ్బరంగా వెళ్తున్న రవిని గడపలో నిలబడి చూస్తుండిపోయింది శృతి.

▲